గేటు తీసుకుని లోపలికి అడుగెట్టిన మాధవ్ కాళ్ళు వణకసాగాయి శబ్దమవకుండా గేటు గడియవేసి పిల్లిలా అడుగులో అడుగు వేసుకుంటు తలుపుదాకా వచ్చాడు. బెల్ నొక్కాలని ఎత్తిన చేతివేళ్ళు స్వాధీనం తప్పి వణకసాగాయి. ఎంత కూడదీసుకున్నా ధైర్యం చాలటం లేదు

"నువ్వు చేసింది చాలా తప్పు. నిన్ను ఎవ్వరు క్షమించరు!" అని అతని మనస్సే అతన్ని భయపెడుతోంది. దాంతో ఇంతదాకా వున్న ధైర్యం కూడా ఎగిరి పోయింది. గుండె దడ, దడ లాడింది. మనోనిబ్బరం సడలి తలుపు బైటే నిలబడి పోయాడు మనస్సు వ్యాకులమై పోయింది. వేదనా జ్వాలలు ప్రజ్వరిల్లాయి అంతరంగ సాగర మధనం ప్రారంభమయింది. గతంలో జరిగిన వాటికి జవాబుగా జరగబోయేవి తల్చుకున్నాడు.


ఆలోచించావా? పౌరుషంతో నిన్ను లెక్క చెయ్యకుండా వచ్చేస తన బ్రతుకు తాను బ్రతుకుతోంది. నీలో చీమూ, రక్తం వుంటే వెనక్కి షో- లేదా, ఏమన్నా సహించి నోరుమూసుకో. ఇంకా సమర్ధించుకోకు'

"మనస్సు అంటున్నది రైటే!

అనాడు. "అయితే నన్నెందుకు మోసగించారు? నా బ్రతుకెందు కిలా గంగపాలు చెసారు? నన్ను మీరు చేసుకోకపోతె నాకు పెళ్ళి అవదను కున్నారా?" జవాబుగా వర్ధని చెంప ఛెళ్ళుమంది

చేత్తో చెంపని రాసుకుంటు నీళ్ళు నిండిన కళ్ళతో మాధవ్ వైపు చూసింది ఆ చూపులో బాధకన్నా అసహ్యం, చీత్కారం కొట్టొచ్చినట్లు కనపడింది

ఈనాడు: తలుపు తెరిచి "ఎందు కొచ్చావ్ మళ్ళీ ఈ గుమ్మంలోకి? నీకు సిగ్గూ, లజ్జా లేదు! షో బైటికి-



"నాలో మార్పొచ్చింది. కన్ను తెరుచుకున్నాను, నాకు బుద్ధొచ్చింది" అనుకుంటూ మళ్ళీ బెల్ నొక్కబోయాడు.

"ఏయ్! అబద్ధం! దెబ్బ తిన్నాక మార్పొచ్చింది, తన్ని తరిమేకా కన్ను తెరుచుకున్నావు. నిర్లక్ష్యంతో నిన్ను చీదరించుకున్నాకా బుద్ధి తెచ్చుకున్నావు. సిగ్గు లేదూ? మళ్ళీ క్షమార్పణ అడగడానికి స్వార్థంతో వెతుక్కుంటూ వచ్చావు. అహంతో ఆనాడు నువ్వు తూలనాడిన వ్యక్తి వద్దకే వచ్చావు. అవమాన పర్చి, కొట్టి, తరిమేసిన మనికి కాళ్ళు పట్టుకోడానికే స్వార్థంతో వచ్చావు. పాపం!అందుకు ఏమన్నా పడడానికి సిద్ధంగా వుండు. తిట్టినా, దూషించినా, ఆఖరికి కొట్టినా కూడా నోరెత్తకుండా పడు. ఇప్పుడు,ఆ అహాన్ని చంపుకుని మళ్ళీ ఆ ఇంటి గుమ్మంలోకే అర్థించడానికి వచ్చావు. ఇన్నేళ్ళూ లేని ప్రేమ ఈనాడు ఒక్కసారిగా పొంగు కొచ్చిందా? నీ ఇల్లు దాటేకా ఎన్నిపాట్లు పడుంటుందో! అని మళ్ళీ వచ్చావంటే చూస్కో-

"వర్ధనీ! ప్లీజ్ ఒక్క మాట'

బదులుగా చెంప చెళ్ళు మం(టుం)ది.

చెంప తడుముకున్నాడు

"వర్ధనీ! ఒక్కమాట వినవూ?" అంటు లోని కడుగెట్టబోయిన తన్ని 'గెటవుట్ రాస్కెల్! ఆనాడు నన్నిలాగే గౌరవించావు. మళ్ళీ నీది నీకు అప్పగించే అవకాశం యిచ్చావు." అంటూ నుదుటికి తగిలేలా తలుపు లేసుకుని వెళ్ళిపోతుంది.

"నిజమే! ఇప్పుడు తలుపు తట్టితే తప్పకుండా వర్ధని ఇంతే చేస్తుంది. చేసినా తప్పేముంది?"

ఫారిన్‌లో వున్న ఇంజినీర్ కొడుకుని పెళ్ళిళ్ళ మార్కెట్‌లో పెట్టి కొన్ని వేలకి అమ్మి అనందించారు మాధవ్ తల్లి తండ్రి. తనేం చేసాడు? అంతకు ముందే ఇంకో అమెరికన్ లేడీని పెళ్ళాడి ఓ బిడ్డకి తండ్రి అయ్యాడు ఆ మోజు తీరకముందే, తల్లి తండ్రుల మోజు, ముచ్చట్లకోసం బుద్ధిగా వర్ధని మెడలో పుస్తె కట్టేడు

వర్ధని అందగత్తె కాదు. తనకామె అందంతో నిమిత్తం లేదు. అందుకే మీకు నచ్చితే నాకేం అభ్యంతరం లే"దని వ్రాసిన ఉత్తరం చూసి కొడుకు బుద్ధికి పొంగిపోతూ తమకి కట్నం నచ్చిన వర్ధనిని కుదిర్చి వివాహం జరిపించారు తల్లిలేని వర్ధని బాధ్యతని తండ్రి ఓ యాభై వేలతో వదుల్చుకుని తన రెండో భార్యతో ఆనందంగా గడపసాగాడు.

అమెరికాకి తీసికెళ్ళిన వర్ధనిని తిన్నగా తన ఫ్లేట్‌కే తీసుకెళ్ళాడు ఆ యింట్లోనే పక్క గదిలో కొడుకుతో వుంటున్న ఒకామెని "నా ఫ్రెండ్ రీటా" అని పరిచయం చెసాడు. దిగిన దగ్గర నుంచి ఆమె తన భర్తతో అతి చనువుగా వుండడం, తన వంటింట్లోనే అన్ని పన్లు చెసుకోడం వర్ధనికి కొంచెం అనుమానంగానే వుంది. విదేశీయుల పద్ధతంతేనేమో! అని సరిపెట్టుకోజూసింది.

అర్ధరాత్రి ఏవో మాటలు వినపడటంతో వర్ధని లేచి కూర్చుంది. పక్కన భర్త లేడు. ఆ మాటలు రీటా గదిలోంచి లేచి వెళ్ళింది. తలుపులు ఓరగా వేసి వున్నాయి సభ్యతని మర్చిపోయి వెళ్ళి చూసింది. చూడకూడని దృశ్యమే కళ్ళబడింది "అయితే తన అనుమానం నిజమేనన్న మాట! వీళ్ళిద్దరి మధ్య ఈ సంబంధం ఎన్నాళ్ళ నుంచి వుందో? మరి న్నెందుకు పెళ్ళి చేసుకున్నాడు?" వేదనా జ్వాలలు శరీరమంతా రగుల్కున్నాయి శరీరంలోని రక్తం వుడకసాగింది. ఇక ఆలోచించ లేకపోయింది కళ్ళు తిరిగిపోతున్నాయి ఆవేశం తన్నుకొచ్చింది కోపం పట్టలేకపోతోంది విచక్షణ జ్ఞానాన్ని కోల్పోయి భళ్ళున తలుపుల్ని తోసింది. అనుకోని ఈ సంఘటనకి కంగారుగా ఇద్దరూ సర్దుకుని లేచారు. వర్ధని చీత్కారంగా వారిని చూసింది. మాధవ్ కళ్ళు చింతనిప్పులయ్యాయి తలుపు దగ్గరున్న వర్ధని దగ్గరకొచ్చాడు. "ఎందుకొచ్చావిక్కడికి?" అన్నాడు అరిచినట్లుగానే.

ఎవర్తిది?" అంది అసహ్యంగా వారి వైపు చూస్తు.

"నా మొదటి పెళ్ళాం – అదిగో వాడు నా కొడుకు! తెలిసిందా? ఇక బైటికి నడు." అన్నాడు.

"అయితే నన్నెందుకు పెళ్ళాడి ఇలా మోసగించారు? నా బ్రతుకిలా గంగపాలెందుకు చేసారు? మీరు చేసుకోకపోతే నాకు భర్తే దొరకదా?" అంది.

జవాబుగా వర్ధని చెంప ఛెళ్ళుమంది. వర్ధని రెక్క పుచ్చుకుని గదిలోకి ఈడ్చుకొచ్చి –"ఇదిగో వర్ధనీ అది నా పెళ్ళాం! నిన్నెందుకు చేసుకున్నానో చెప్తా విను – నా వాళ్ళు నన్నింతడి వాడిని చెయ్యడానికే చాలా అప్పు చేసారు అవి తీర్చడానికి. తరవాత ఇక్కడ పనివాళ్ళు చాలా కాస్ట్లీ కాబట్టి ఇంట్లో మాకు చాకిరి చెయ్యడానికి! లేకపోతె నీలాంటి కురూపిని పెళ్ళివరు చేసుకుంటారనుకున్నావు?నో–

# ఎదురు దెబ్బ

కందుకూరి వెంకట మహాలక్ష్మి



నీకూ పెళ్ళయిందని సంతోషించి, వెర్రివేషాలెయ్యక నోరు మూసుకుని పడుండు. అసలు ఈ విషయం ఎలా నీకు చెప్పడమా? అని ఆలోచిస్తున్నాను. ఆ శ్రమ లేకుండా నువ్వే తెలుసుకున్నావు. చాలా సంతోషం రేపటి నుంచి నీ పని మా ఇద్దరికీ వంట చెయ్యడం, ఇల్లు చూసుకోవడం, ఆ పిల్లాడిని చూసుకోవడం – అంతే. నిన్ను తీసుకు రావడానికి ఇదే కారణం. తెలిసిందా? ఇంక వెధవ్వాగుడు వాగక, నోరెత్తకుండా చెప్పిట్టు చేస్తూ పడుండు. లేదా ఇండియాకి టిక్కట్టు కొనిస్తాను ఫో మీ ఇంటికి. నీ సవితి తల్లితో కులుకుతున్న నీ బాబు నిన్ను నెత్తి మీదెట్టుకుని పోషిస్తాడు" అంటూ ఒక్క తోపు తోసి, చెప్పుకాలితో ఒక్కతన్ను తన్ని బైట గడియపెట్టి మళ్ళీ రీటా గదిలోకి వెళ్ళిపోయాడు.

అదీ –వర్ధనికి అమెరికాలో దిగిన తొలిరాత్రి అనుభవం. "ఎంత ధైర్యం! ఎంత బరి తెగించాడు?" అనుకుంది.

గొప్ప సంబంధమని, పెద్ద వుద్యోగస్తుడని, అమెరికా కాపురమని అంతా తన అదృష్టాన్ని పొగిడేసారు. ఇదే ఆ అదృష్టం! ఇలాంటివి కథల్లో చదివింది, సినిమాల్లో చూసింది ఇప్పుడు తన నిజ జీవితంలో నే ఎదుర్కొటోంది.

రాత్రల్లా ఆలోచించింది ఒక నిర్ణయాని కొచ్చింది. మర్నాడు మామూలుగా లేచి తన పన్లు ముగించుకుంది. ఆఫీసు కెళ్తున్న మాధవ్ దగ్గర కొచ్చి నేను ఇండియాకి వెళ్ళిపోతాను టిక్కట్టు కావాలి" ముక్తసరిగ అంది.

"తప్పకుండా వెళ్ళు – బెదిరిస్తున్నావా? వెళ్ళు, వెళ్ళు! కానీ ఎన్నాళ్ళకేనా నేనే నీకు గతని మర్చిపోకు. నీ సవతి తల్లి దగ్గర నువ్వు చెయ్యవలసింది ఇదే చాకిరీ. వాళ్ళు ఇంక భరించరు. వెళ్ళిన వెంటనే గెంటుతుంది అప్పుడు మళ్ళీ నా కాళ్ళ దగ్గరకే వస్తానని ఏడుస్తావు. బాగా పొగరెక్కి వున్నావు. ఆడదానికింత అహంభావం పనికిరాదు. నీ పొగరు అణగ్గానే చచ్చినట్టు మళ్ళీ నా దగ్గరకే వస్తావు. నన్ను ఎదిరించేది నా దగ్గరుండడానికి పనికి రాదు. నేను మగవాడిని నా ఇష్టం వచ్చినట్టు తిరుగుతాను. మళ్ళీ నా దగ్గరకి రాబోయే ముందు ఇవన్నీ ఆలోచించుకుని, చచ్చినట్టు పడుండే మాటైతేనే రా! తెలిసిందా? చూస్తాను నీ కెవరు దిక్కో!!వీలయినంత త్వరగా టిక్కట్టు తెప్పిస్తా" అంటూ విసురుగా వెళ్ళిపోయాడు.

## కవులు

ప్రాచీన కవులు
ఆకాశాన వెలిగే
సూర్యుడు, చంద్రుడు
చుక్కల వంటివారు
సహజ స్వయం శక్తితో
ప్రయోజనం చేకూరుస్తున్నారు.
ఆధునిక కవులు
భూమి మీద వెలిగే
రకరకాల విద్యుత్
దీపాల వంటివారు
ఆన్ చేస్తే ప్రకాశిస్తారు
దారి వెంట నిలబడ్డ
మెర్క్యురీ దీపాల్లా
వెలుగు లిస్తుంటారు.

–కాణిపాకం లింగన్న.

# ఎదురుదెబ్బ

ఆ సాయంకాలం ఆఫీసు నుంచి వచ్చిన మాధవ్ వర్ధని ముందుకు ప్లేన్ టిక్కట్టు, ఓ చెక్కు విసిరాడు. "ఈ వెయ్యి రూపాయల చెక్కు ఢిల్లీ నుంచి మా ఊరు చేరడాని కనుకుంటా!" అనుకుని రెండూ తీసి జాగ్రత్త చేసుకుంది.

నెల్లాళ్ళ వివాహం జీవితాన్ని కూడా పొందకుండా తిరిగి భారత దేశానికి వెళ్ళిపోడానికి విమాన మెక్కిన వర్ధని మనస్సు బరువెక్కి, దుఃఖం పొంగు కొచ్చింది. "ఎంత మోసగాళ్ళు మగవాళ్ళు!" అనుకుంది. "ఇక గతాన్ని తల్చుకుని బాధపడకూడదు. అవో శని రోజులు ముందు భవిష్యత్‌కి మంచి బాటేసుకోవాలి. అదొ పిడకల– ఇకముందు పూలబాట' అనాదిగా ఆడవాళ్ళకి జరుగుతున్న అన్యాయమిదే. ఆడది మగవాడి చెప్పు కింద రాయి. తన చెప్పు చేతల్లో పడుండాలి. తాము ఎన్ని తప్పులు చేసినా ప్రశ్నించే హక్కు భార్యకి లేదు అనుకునే మదాంధుల మధ్య స్త్రీ జాతి నలిగిపోతోంది. దాంతో అనేక ఘోరాలు జరుగుతున్నాయి. పిరికిగా బ్రతికే ఆడవారి వల్లే ఈ అనర్థాలు జరుగుతున్నాయి. నాలాంటి ఓ పది మందైనా ఈ అన్యాయాన్ని ఎదుర్కొని, ఎదిరించి నిలబడాలి అటువంటి వ్యక్తులకి బుద్ధి చెప్పాలి" అనుకుంది.

ఢిల్లీ నుంచి వచ్చిన కవరు చింపి అందులో వున్న ఉత్తరాన్ని తీస్తూ ఫ్రం ఎడ్రసు చూసి గర్వంగా నవ్వుకుంటున్న మాధవ్ అందులోని విషయం చదివి నిర్విణ్ణుడయ్యాడు. అది వర్ధని వ్రాసిన ఉత్తరం "మాధవ్ గారికి" అని సంబోధిస్తూ వ్రాసి, అందులో ఆమె ప్రయాణానికి కొన్న టిక్కట్టు డబ్బు, చెక్కులోని వెయ్యి రూపాయలు ఢిల్లీలో అతనిపేర జమ చేసినట్టు వ్రాసి, బ్యాంకి వాళ్ళు డబ్బు జమ అయినట్టు ఇచ్చిన కౌంటర్ ఫాయిల్, వెనక జత చేసినట్టు వ్రాసి సంతకం పెట్టింది. ముక్తసరిగా వ్రాసిన ఆ ఉత్తరాన్ని పదే, పదే చదివాడు. వెనక బ్యాంకి ముద్దరతో డబ్బు జమ అయినట్టు కౌంటర్ ఫాయిల్ తప్ప మరే సంగతీ లేదు. ఆశ్చర్యంగా మళ్ళీ


**నెలకు రు. 1500 సంపాదించండి**

ఎలెక్ట్రికల్ గైడు రు. 15, ఫొటోగ్రఫీ టీచరు రు. 15, వివాహపు జీవితము 100 కలర్ బొమ్మలతో రు. 15, కొక్కో శాస్త్రము 88 బొమ్మలతో రు. 20, టైలరింగు & కట్టింగు రు. 15, రేడియో గైడు రు. 30, డ్రాయింగు & పెయింటింగు గైడు రు. 15, 300 కుటీర పరిశ్రమ గైడు రు. 35, సబ్బు తయారీ రు. 15, ఎంబ్రాయిడరీ డిజైన్సు రు. 8. ప్రతి ఒకటికి రు. 3. పోస్టేజి అదనంగా పంపవలెను.

**National Trading Co.,** (AV)
KHURJA CITY-203131


ఆంధ్రపత్రిక
దినపత్రికలో
* మన సినిమాలు
* వింత యదార్థం
శీర్షికలు
చూస్తున్నారా ?


**దర్జీపని నిజంగా - దర్జాపని ?**



మీరూ నేర్వండి. వేలాది మందికి నేర్పితిని. మాతన ముగా నేర్చుకొనువారికీ, నేర్చుకున్నవారికీ ఎంతో వుప యోగమైన నా పుస్తకాలో ఎనేకులు నేర్చి లాభించిరి. ప్రజలు, పత్రికా ప్రశంసలు, ప్రభుత్వామోదన పొందినవి.

పూర్తి వివరాలకు వ్రాయండి :
**జి. పున్నారావు చౌదరి** (రచయిత)
మోపర్రు–522312, తెనాలి తాలూకా




చదివాడు. "ఇంత మొత్తాన్ని ఇంత త్వరగా ఎలా గడించింది!? అనుకుంటూ మళ్ళీ ఫ్రం ఎడ్రస్ చూసాడు. ఆమె ఇంటి ఎడ్రస్ అడుగున ఢిల్లీ అని వుంది. దాంతో మాధవ్ ఆశ్చర్యం రెట్టింపయింది. "ఢిల్లీలో నే వుందా? తండ్రి దగ్గరకి వెళ్ళలేదా? ఏం చేస్తోంది!?" అంటు ఆలోచించసాగాడు. "పౌరుషవంతురాలు, పొగరు కూడా" అనుకున్నాడు కసిగా.

దొరసాన్ల మోజులో పడ్డ మగవాళ్ళందరిలాగే మాధవ్ పడి వర్ధనిని దూరం చేసుకున్నాడు.

మోజు తీరిపోయిన ఫారిన్ భార్యల చేత గెంటించుకున్న భారతీయుల్లాగే మాధవ్ కూడా రిటా చేత వంచింపబడి గెంటించుకున్నాడు. అప్పుడు మళ్ళీ మనిషిగా మారాడు. తన తప్పిదాన్ని తెల్సుకున్నాడు. కన్ను తెరుచుకున్నాడు. వెంటనే ఇల్లంతా వెతికి వర్ధని డబ్బు జమ చేసినట్లు వ్రాసిన కవరు తీసాడు. దాని వెనక వ్రాసిన ఆమె ఎడ్రసు జాగ్రత్తగా నోట్ చేసుకున్నాడు. టిక్కట్టు కొనుక్కొని ఢిల్లీ కొచ్చాడు. సామాను హోటల్ రూంలో పడేసి తిన్నగా వర్ధని ఇంటికే వచ్చాడు.

గతాన్నంతా నెమరేసుకుంటూ నిలబడ్డ మాధవ్ మొండి ధైర్యాన్ని తెచ్చుకుని బెల్ నొక్కాడు.

"కౌన్?" అంటూ వచ్చి తలుపు తెరిచింది వర్ధని.

"నేను వర్ధనీ! మాధవ్‌ని" అన్నాడు కంపిత స్వరంతో.

ఆశ్చర్యంగా తననే చూస్తున్న వర్ధనిని చూసి రాని నవ్వు ముఖానికి పులుముకో జూచాడు.

నివ్వెరపోయి చూస్తున్న వర్ధని తేరుకుని అడ్డు తొలగి "రండి, రండి" అంది లోపలికి నడుస్తూ "ఎప్పుడొచ్చారు అమెరికా నుంచి?" అంటు గదిలో సోఫా చూపించి కూర్చోమంది.

అత నూహించినట్లు ఆమె కొట్ట లేదు, తిట్ట లేదు, దుమ్మెత్తి పొయ్యలేదు. ఎంతో మర్యాదగా ఆహ్వానించి. కూర్చోపెట్టి "మంచినీళ్ళు తెస్తా" నంటు లోపలి కెళ్ళింది.

పెద్ద హాలు. ఆధునికంగా, అందంగా, ఖరీదైన సామాన్లతో, అందమైన కర్టెన్లతో ఎంతో నీట్‌గా సర్ది వుంది. ఆ సామాన్లు మాధవ్ ఆశ్చర్యాన్ని మరింతెక్కువ చేసాయి "చదువు కున్నది కదా? ఎక్కడో మంచి ఉద్యోగమే చేస్తున్నట్లుంది. అందుకే అంత తొందర్లో ఆమె కోసం తను ఖర్చు చేసిన సొమ్ము ఇచ్చేసింది. పౌరషం ఓ పాలు ఎక్కువే!" అనుకొన్నాడు

మంచినీళ్ళ గ్లాసుతో వచ్చిన వర్ధని అతని కిచ్చి ఎదురుగా కూర్చుంటు "మీ ఆవిడా, బాబూ బాగున్నారా?" అంది.


దెబ్బతిన్న లేడిలా ముఖం దింపేసుకున్నాడు. "ఎంత మెత్తటి కత్తిపోటు! తనలా చెంపమీద కొట్ట లేదు. సూటిగా ఒక్క ప్రశ్నతో గుండెల్లో పొడిచింది. ఇంక ఇలాంటి పోట్లు సహించలేను. ఈ మాటల పోట్లు భరించేకంటే తిన్నగా కాళ్ళూ, చేతులూ పట్టుకుని బ్రతిమాలి క్షమార్పణ అడగటం మంచిది"అనుకుంటు– "వర్ధనీ! నన్ను క్షమించు వర్ధనీ! నీకు చాలా అన్యాయం చేసాను. నావల్ల నీకు చాలా అన్యాయం జరిగింది. పొగరెక్కి అనాడు చాలా నీచంగా ప్రవర్తించాను. ఈనాడు నా తప్పుల్ని తెలుసుకుని క్షమార్పణ అడగడానికి నీ దగ్గరకొచ్చాను నీకు నేను చేసిన అన్యాయానికి తగిన శిక్ష అనుభవించాను. రిటా నాకు తగిన సత్కారం చేసి బుద్ధి చెప్పింది. నా డబ్బంతా తినేసి నన్ను బికారిని చేసింది దానికి నా మీద మోజు తీరిపోయింది. దాంతో అది నా ఎదుటే పది మందితో తిరిగేది. నేను అభ్యంతర పెడితే ఇంట్లోంచి తరిమి కొట్టింది. దేముడు నాకు తగిన శిక్షే విధించాడు అక్కడ అప్పుచేసి స్వదేశానికి తిరిగి వచ్చాను. నువ్వు డబ్బు జమచేసి నాకు పంపిన కవరు మీద ఎడ్రస్ పట్టుకుని నిన్ను వెతుక్కుంటు వచ్చాను. నన్ను క్షమించమని అడగడానికైనా ధైర్యం చాలటం లేదు. కాని తప్పకుండా క్షమిస్తావని నా మనస్సుచెపోతోంది. అందుకే సిగ్గు విడిచి వచ్చాను. ఎన్నాళ్ళ కయినా నేనే దిక్కని, నా కాళ్ళ దగ్గరకే వస్తావని అనాడు నిన్ను తూలనాడాను. కాని ఆ అవసరం నాకే వచ్చింది. నీ కాళ్ళ దగ్గరకి అర్థించడానికి వచ్చాను. నేనుఊహించినట్లే సానునయంగా పలకరించావు. ఆ కక్ష కడుపులో పెట్టుకోకుండా ఆదరించి మంచినీళ్ళిచ్చావు. దీని కోసమే పరితపిస్తున్నాను వర్ధనీ! నీ నోటితో క్షమించానని ఒక్కసారి అనవా?" అన్నాడు ఆమె పాదాల వద్ద కూర్చుంటు.

"ఛ–ఛ– అదేమిటి? లేవండి! అంత బాధపడతారేమిటి? కష్ట సుఖాలు మానవులకి కాక ఎవరికి ఎదురవుతాయి. ధైర్యంగా ఎదుర్కొని నిలదొక్కుకోవాలి" అంటూ అతన్ని లేవనెత్తి సోఫామీద కూర్చోపెట్టింది.

అలా లేవనెత్తుతున్నప్పుడు ఆమె పయటలోంచి మాంగల్యాలు బైటికి జారి మాధవ్ నుదుటికి కొట్టుకున్నాయి. ఆ మాంగల్యాలనే ఆశ్చర్యంగా చూస్తూ "ఇన్నేళ్ళు నాకు దూరంగా వున్నా నేను కట్టిన ఆ మాంగల్యాలని తీసెయ్యలేదా? నామీద అంత గౌరవముందా? ఎంత అవివేకిని, ఎంత దుర్మార్గుడిని" అనుకుంటూ ఆమెకేసి జాలిగా చూసాడు. "నిజంగా దేవతవు వర్ధని! నీ మనస్సంతలా నొప్పించి, అంత క్రూరంగా ప్రవర్తించినా నన్ను దూషించకుండా ఇంతలా గౌరవించి ఆదరిస్తున్నావు. నేనందు కర్హుడనికాను. నిన్ను నేను తిట్టినట్టే తిట్టి, కొట్టి, గెంటియ్యి. అప్పుడే నా మనస్సుకి శాంతి. ఇలా ఆదరిస్తుంటె నీ ఆదరణ నన్ను రంపపుకోతలా బాధిస్తోంది." అంటూ రుమాలు అడ్డుపెట్టుకుని రోదించసాగాడు.

"కొంచెం టిఫిన్ తీసుకోండి" అంది వంట మనిషి తెచ్చిన ట్రేలోంచి ఉప్మా ప్లేటుని అందిస్తూ.

ప్లేటు నందుకుంటున్న మాధవ్ వర్ధనికేసి చూసాడు. ఎప్పటిలాగే నిర్మలంగా నవ్వుతూ అందిస్తోందా ప్లేటు. ఈ నవ్వు ఇలా నా జీవితంలో




### జి. యస్. – రేణిగుంట

మా నాన్నగారి వయసు 42 సంవత్సరములు. ఉద్యోగరిత్యా నెలలో 20, 25 రోజులు ఎక్కువ నడవవలసి వస్తుంది. కొన్ని సంవత్సరాలుగా విపరీతమైన కాళ్ళనొప్పితో బాధపడుతున్నారు. షుగర్ వుంటే కాళ్ళు నొప్పి వుంటుందని ఎవరో అన్నారు. యింతవరకు ఏవిధమైన పరీక్ష చేయించుకోలేదు.

★ ఇలా నెప్పులు రావటానికి రక్తనాళాలు ఉబ్బటం గాని, మధుమేహం, నరాల బలహీనత మొదలయినవి కారణాలవుతాయి. రక్తంలో గ్లూకోజ ప్రమాణం పరిక్షింప చేయండి. అలాగే మూత్ర పరీక్ష కూడా అవసరం అవుతుంది.

ఈ పరీక్షల ఫలితాలను బట్టి వైద్యులు చికిత్స చేస్తారు.

### ఎ. ఆర్. జి. – ఒంగోలు

నాకు కుడి ముక్కు రంధ్రంలో కండ పెరిగి, రాత్రుళ్ళు గాలి పీల్చుకొనుటకు కష్టంగా వున్నది. ముక్కు దిబ్బడగా వుండి, ఎడమరంధ్రం ద్వారానే గాలి పీల్చవలసి వస్తున్నది. పగలు బాగానే శ్వాసిస్తున్నాను. ఇది తగ్గుటకు ఏమైనా మందులు వున్నాయా?

★ మీరు ఇ. ఎన్. టి. వైద్యులను సంప్రదించి చికిత్స పొందటం మంచిది. వారు ప్రత్యక్షంగా పరీక్షించి శస్త్రచికిత్స చెయ్య వలసింది లేనిది తీర్మానిస్తారు.

### జి. వి. యన్. – తుని

బొల్లి వ్యాధి ఎందుకు వస్తుంది? ఈ వ్యాధికి మందులు లేవని ఒక డాక్టరు చెప్పగా విన్నాను. ఒక వేళ మందులు వుంటే ఏమందులు వాడాలో, ఎంతకాలం వాడాలో చెప్పండి.

★ బొల్లి వ్యాధి పుట్టుకతో జీన్స్‌లోని అవకతవకల వల్ల వస్తుంది. శరీరంలోని మెలనిన్ పిగ్‌మెంట్ ఉత్పత్తిలో ఏర్పడ గల అవరోధం వల్ల ఈ లక్షణం కనబడుతుంది. పుట్టుకతోనే ఈ లక్షణం ఉన్నా, మచ్చలు బహిర్గత మవటానికి చాలా కాలం పట్టవచ్చును. ఈ రోగానికి మందులు లేవనే చెప్పవలసి ఉంది. ఈ రోగం కొన్నాళ్ళ తర్వాత తనంతట తానే ఆగిపోవటం గాని, పాతచోట్ల మాని, క్రొత్త చోట్ల రావటంగాని జరుగవచ్చును.

### పి. యల్. – పొన్నూరు

పిట్యూటరి గ్రంధుల వలన విపరీతంగా లావు అవుతారని ఆంధ్రపత్రిక ఆదివారం అనుబంధంలో చూచినాను. లావు తగ్గటానికి మందులు వున్నాయన్నారు. అవి తెలియ పరచవలసినది.

★ లావయిన వారందరూ పిట్యూటరి గ్రంధి పనితనం వల్లనే లావు అవటం జరగదు. మితిమిరి ఆహారం తినటం, శరిర వ్యాయామం లేక పోవటం వల్ల ఎక్కువగా శరీరం లావు అవుతూ ఉంటుంది. లావు తగ్గటానికి ఆహారం తగ్గించటం, క్రమ బద్ధంగా వ్యాయామం చెయ్యటమే మంచి మందులు. తినేటప్పుడు మారు వేయించుకోక పోవటమే తగిన మందు.

### పి. ఆర్. సి. – విశాఖపట్నం

నాకు వ్యాయామం చెయ్యాలని వుంది. కానీ నాకు వరి బీజం వుంది. ఇది వుంటే వ్యాయామం చేయటం వలన ఏమైనా ప్రమాదమా?

★ వరి బీజం ఉండటానికీ వ్యాయామానికీ సంబంధం లేదు. అయినా చిన్న శస్త్ర చికిత్స చేసి ఆ లక్షణాన్ని సులభంగా తొలగింప చేసుకొని ఏ ఇబ్బంది లేకుండా చూసుకోవచ్చును కదా! □

## ఎదురుదెబ్బ

శాశ్వతంగా వుండిపోవాలి. ఇలా ఆప్యాయతతో కూడిన భోజనానికి ముఖం వాచిపోయాను. ఇకముందు జీవితాన్నంతా ఇలా హాయిగా, నిశ్చింతగా గడపాలి. తెల్లవాళ్ళ మోజులోపడి నల్లగా వున్న వర్ధనిని తూలనాడాను. ఎవరి మనసు గొప్పదో తెలుసుకోలేని అజ్ఞానిని" అనుకుంటు "వర్ధనీ!" అని పిల్చాడు.

"ఊఁ–" అంటూ అతని వైపు చూసింది ఉష్మా చెంచాని నోట్లోంచి తీస్తూ.

"మళ్ళీ నా జీవితాన్ని వికసింప జెయ్యగలవా? నా తప్పుల్ని మన్నించి, పాత విషయాలు ఓ పీడకలగా మర్చిపోయి నాతో వచ్చెయ్యి. ఇంక మనిద్దరం కలిసి హాయిగా జీవిద్దాం వర్ధనీ!" అని అంటుండగా గేటు తీసిన శబ్దమవడంతో వంగి చూసారు వర్ధని, మాధవ్‌లు.

వర్ధని నవ్వుతూ ఎదురెళ్ళి ఆహ్వానించింది. లోపలి కొచ్చిన వ్యక్తి మాధవ్‌ని చూసి "ఎవ"రన్నట్లు ప్రశ్నార్ధకంగా వర్ధని వైపు చూసాడు.

"ఈయన పేరు మాధవ్‌గారండి! మీకు చెప్పాను కదా? అమెరికాలో ...." అని అంటువుండగానే "ఓ, ఐసీ" అంటూ నవ్వుతు ముందుకెళ్ళి చెయ్యి కలపుతూ "నా పేరు వినోద్ అంటారండి!" అంటూ పక్కనే కూర్చున్నాడు.

"అయ్యో నా తెలివి మండా– ఈయన్ని మీకు పరిచయమే చెయ్య లేదు– ఈయన మావారు. ఇంజినీరు. అమెరికా నుంచి వచ్చేసిన కొత్తలో నేను నడిపిన క్రెష్‌లో తల్లిని కోల్పోయిన ఈయన బాబుని వుంచేవారు. తరవాత కొన్నేళ్ళకి ఆ బాబుకే తల్లి నయ్యాను. భగవంతుడి దయవల్ల ఏపొరపొచ్చాయిలు లేకుండా మా జీవితం హాయిగా సాగిపోతోంది. అంటూ వినోద్ విప్పిన కోటు నందుకుని హెంగర్‌కి తగిలించడానికిలోపలి కెళ్ళిన వర్ధని వైపు వెర్రివాడిలా చూడసాగాడు మాధవ్. ఎవరో తన్ని అగాధంలోకి తోసేస్తున్నట్టుగా వుంది. శిలలా కూర్చుండి పోయాడు– తన పరిస్థితి తెలుసుకున్నాడు. చర్రున లేచి "వెళుతున్నాను" అనయినా చెప్పకుండా బైటికొచ్చేసాడు.

"వెర్రి వెధవని చేసి ఇంతసేపూ వాగించి, చావు కబురు చల్లగా చెప్పినట్టు చెప్తుందా?" అనుకున్నాడు. కోపం పట్టలేక పోతున్నాడు. ఆవేశం తన్ను కొస్తోంది. తన శరీరం మీద కిరసనాయిలు పోసి అంటించినట్టు మండుతోందతని మనస్సు. పళ్ళు కొరుక్కున్నాడు– కానీ ఏం చెయ్యలేని నిస్సహాయుడు.

"నీకు బుద్ధొచ్చిందన్నావు ఏది? అందుకే నిన్ను స్వార్ధపరుడి వన్నాను. నీకు తగిన శాస్తే జరిగింది. రీటాకన్నా వర్ధని కొట్టిన దెబ్బ గట్టిగా తగిలి బాధిస్తోంది కదూ? వర్ధనిని నువ్వు చెప్పు కాలితో కొట్టేవు. తిరిగి బంగారం చెప్పుతో జవాబిచ్చింది. బుద్ధొచ్చిన వాడివయితే అలా మళ్ళీ ఆవేశపడి ఆమె మీద మండిపడకు. మళ్ళీ మరొకసారి ఓడిపోయానని సిగ్గుపడు రోజులు మారేయని మర్చిపోయావు. భర్త ఎటువంటి వాడయినా నోరెత్తకుండా భార్యపడుండాలని ఇంకా నీ మనస్సులో వుండబట్టే యిలా ఉడుక్కుంటున్నావు. నీ అంచనా తప్పయింది. ఎదురు దెబ్బ తగిలింది. అంతా నీలాంటి మగవాళ్ళే వుంటే వర్ధని జీవితం ఎలా గుండేదో! దేశంలో ఎంత మంది వర్ధను లుండేవారో!! వినోద్ వంటి మహోన్నతులు పుట్టబట్టే వర్ధని వంటివారి జీవితాలని వికసింప జేసి నీ వంటి అహంబావుల్ని అణిచి వేస్తున్నారు. ఇకనైనా పూర్తిగా మారు. స్వార్ధంతో కాదు– నిస్వార్ధంతో స్మి!!– అంది మనసు. □